విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:71 | volume: 1 , Issue:71 | గురువారం 09 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు
# హైకోర్టు నిరాకరణ




- షెడ్యూల్ ప్రకారం రేపు యథావిధిగా ఎన్నికల నోటిఫికేషన్...
- రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు...

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం అయింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం రేపు యథావిధిగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. రేపు నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. రేపు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్‌లు స్వీకరించనున్నారు. తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభమై నవంబర్ 11న ముగుస్తుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు 9న, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు 17న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. వివిధ కారణాలతో న్యాయస్థానాలు స్టే విధించిన కారణంగా 14 ఎంపీటీసీలు, 27 సర్పంచ్, 246 వార్డు స్థానాలకు ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. తొలి విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రేపు ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 11, ఆ తర్వాత రోజు నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15న ఉపసంహరణ గడువు ఉంది. రెండో విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 13న నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 15, మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ గడువు అక్టోబర్ 19.

# దేశాన్ని బలోపేతం చేయండి



దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి" అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు. అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్-3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్-టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్ (%ూఙూ%)'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

## తెలంగాణలో రెండు
## దగ్గు మందులపై నిషేధం



హైదరాబాద్, అక్టోబర్ 8, 2025: రాష్ట్రంలో రెండు దగ్గు మందులను తక్షణం నిషేధిస్తూ తెలంగాణ ప్రభుత్వం అత్యవసర ఉత్తర్వులు జారీ చేసింది. 'రీలైఫ్' మరియు 'రెస్పిఫ్రెష్-టీఆర్' అనే దగ్గు సిరప్‌లను ఇకపై విక్రయించకూడదని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ రెండు మందుల్లో కల్తీ పదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారించబడడంతో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంది. కల్తీపై నిర్ధారణ, తక్షణ చర్య...అధికారుల సమాచారం ప్రకారం, ఈ రెండు దగ్గు సిరప్‌లు గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఫార్మా కంపెనీల ఉత్పత్తులు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు సిరప్ వాడిన చిన్నారులు మృత్యువాత పడ్డ ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా అప్రమత్తత ఏర్పడింది. దీనిపై కేంద్రం మరియు పలు రాష్ట్రాలు దర్యాప్తు చేపట్టగా, తెలంగాణ ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుంది. డీసీఏ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. ఈ ద్రావకాలలో ప్రమాదకర రసాయనాల మోతాదు అధికంగా ఉన్నట్లు గుర్తించబడిందని సమాచారం. ప్రస్తుతానికి అన్ని బ్యాచ్‌లను రీకాల్ చేయాలని సంబంధిత కంపెనీలకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

## నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్లనే
# సీఎం మోసం చేస్తున్నారు



- ఉద్యోగాలు వచ్చిన వారిపై కోపం లేదు...
- గ్రూప్-1పై కవిత సంచలన వ్యాఖ్యలు...

హైదరాబాద్: విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో కొంతమందికి ఉద్యోగాలు ఇవ్వడానికే గ్రూప్-1 పెట్టారా..? అని ఆమె ప్రశ్నించారు. తెలిసో, తెలియకో గత పదేళ్లలో గ్రూప్-1 పెట్టలేదని పేర్కొన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్లనే సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు కవిత. ఉద్యోగాలు వచ్చిన అభ్యర్థుల పేపర్లను బయట పెట్టమని పరీక్ష రాసిన అభ్యర్థులు అడుగుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఇవాళ (బుధవారం) గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు..కాంగ్రెస్ ప్రభుత్వం 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినట్లు అబద్ధపు ప్రచారం చేస్తుందని కవిత ఆరోపించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ని స్వయంగా కలుస్తానని ఆమె స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని సూచించారు.విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని కవిత హెచ్చరించారు. రేపు (గురువారం) ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని హితవు పలికారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై కోపం లేదు.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే తమ కోపమంటూ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన

- తూముకుంట మున్సిపాలిటీలో పరిశీలన...
- నాళాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశం....




ప్రజావాణి ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తూముకుంట మున్సిపాలిటీలో పర్యటించారు. దేవరాయాంజాల్ విలేజ్ లో సర్వే నంబర్ 135, 136లలో రహదారిలో ఆటంకాలు కలిగిస్తున్న వివాదంపై హై కోర్టు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. అదే మార్గంలో కొత్తగా కోర్టు భవనం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వస్తున్న క్రమంలో రహదారిని వెంటనే పునరుద్ధరించాలని స్థానిక మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరాయాంజాల్ విలేజ్లోని వరద కాలువ ఆక్రమణలను పరిశీలించారు.

## బీఆర్ఎస్ ఛలో బస్ భవన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన "ఛలో బస్ భవన్" కార్యక్రమంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. ఈ కార్యక్రమం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే చేపడుతున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు ఆ కార్యక్రమానికి వెళ్లే ముందు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. "ఛలో బస్ భవన్" పేరుతో బీఆర్ఎస్ పార్టీ అనవసర రాజకీయ కుట్రకు తెరలేపుతోందని వ్యాఖ్యానించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "ఆర్టీసీ కార్మికులపై గతంలో కేసులు పెట్టినవారే ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు వారికి లేదు," అని విమర్శించారు. ఆయన గుర్తుచేస్తూ, గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినప్పుడు, ఆ సమయానికే సీఎం కేసీఆర్ కనీసం వారిని పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ పునరుద్ధరణ, పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత కోసం కట్టుబడి ఉందని. "గత ప్రభుత్వం వదిలిన బకాయిలను మేము చెల్లిస్తున్నాం. ఆర్టీసీని తిరిగి లాభదాయక దిశలోకి తీసుకువెళ్లేందుకు పలు సంస్కరణలు చేపట్టాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదు," అని పొన్నం స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు కొనసాగిస్తూ ఆయన అన్నారు, "మునుపటి ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని కూడా పూర్తిగా ధ్వంసం చేసింది. కార్మికుల హక్కులు లెక్కచేయలేదు. కానీ మా ప్రభుత్వం ఆర్టీసీ పునరుద్ధరణకు కృషి చేస్తోంది. అవసరమైన చోట కొంతమేర ఛార్జీలు పెంచినా, అది సంస్థను నిలబెట్టే దిశలో తీసుకున్న నిర్ణయం మాత్రమే," అని వివరించారు. కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు, ప్రయాణికుల సౌకర్యం కోసం ఆధునిక సేవలను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఇక మరోవైపు, సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ గురువారం "ఛలో బస్ భవన్" కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై ఫిర్యాదులకు
# ప్రత్యేక కాల్ సెంటర్లు



- నెల రోజుల్లో 14,950 ఫిర్యాదులు...
- బిల్లులు పెండింగ్, అధికారుల అక్రమాలపైనే అధిక సంఖ్యలో ఫిర్యాదులు...

రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినా కొంతమంది అధికారులు మాత్రం అవినీతి దారిలోనే నడుస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లోనూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్లను ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదుల కోసం ప్రభుత్వం గత నెల 11న టోల్ఫ్రీ నంబరు 1800 599 5991 ను ప్రారంభించింది. ఆదివారం మినహా మిగతా రోజుల్లో ప్రజలు ఈ నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చు. నెల రోజుల్లోపే 14,950 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఎక్కువ శాతం బిల్లులు పెండింగ్లో ఉండడం, అధికారుల అవకతవకలపై ఉన్నాయి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు...



**నార్సింగి అక్టోబర్ 8 ( మన వార్త ప్రతినిధి)**
నార్సింగి మండల వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో నార్సింగి, నర్సంపల్లి, పెద్ద తండా, జప్తి శివునూర్, శంఖాపూర్, శేరిపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇన్చార్జి తహశీల్దార్ ప్రభు దాస్, ఎంపీడీఓ ఆనంద్, ఏపీఎం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభు దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్ ను ఏర్పాటు చేస్తున్నామని, వడ్లను ప్యాడి క్లీనర్ లో పొల్లు తీసిన అనంతరం మాత్రమే కాంటా చేస్తామని స్పష్టం చేశారు. వడ్లను 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం వేయాలని అంతకు మించి తూకం వేస్తే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రం వద్ద వడ్ల విక్రయానికి వచ్చే రైతులకు అన్ని వసతులు సమకూర్చుతామని అన్నారు. సన్న రకం వరి కి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, అందరు రైతులు సన్న రకం వరి పండించి బోనస్ ను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్, ఆర్.ఐ శ్రీధర్, వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, జీపీఓ నాగరాజు, సీసీ శోభ వీ.ఓ లు లక్ష్మీ నరసమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి...




**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్...**
**అక్టోబర్08, పరకాల (మన వార్త ప్రతినిది)** ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు మూడేళ్లగా బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలలు లేఖలు రాశారు.దీనివల్ల పాఠశాలలో చదువుతున్న 23 వేల మంది దళిత విద్యార్థులు, 7వేల మంది గిరిజన విద్యార్థులు, చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు.154 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు.గత ఆరు నెలలుగా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలు విడుదల చేయాలన్నారు.లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులతో మరియు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, విజయ్, అన్వేష్, రాకేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరంలో క్షయ పరీక్షలు ప్రజలకు లభించిన లాభం



**చుంచుపల్లి ,అక్టోబర్ 8:** విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు టిబి ఎలర్ట్ ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఊపిరితిత్తుల క్షయవ్యాధి ( టిబి ) సహా పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా డాక్టర్లు హెచ్ఇఓ పున్నమయ్య, పద్మ కుమార్, సుష్మ మాట్లాడుతూ బలహీనంగా ఉన్నవారు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, వయో వృద్ధులు, అలాగే మత్తు పదార్థాలకు అలవాటు పడినవారికి ముందస్తు జాగ్రత్త చర్యగా ఊపిరితిత్తుల ఎక్స్‌రేలు నిర్వహించామని తెలిపారు. సాధారణ (నార్మల్), అసాధారణ (అబ్‌నార్మల్) రిపోర్టుల ఆధారంగా కొందరిని జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశామని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి, ఏపూరి శ్రీనివాస్, వాడపల్లి జకరయ్య, రామకృష్ణ, ఏఎన్ఎం భాగ్య, ఆశా కార్యకర్తలు జయమ్మ, అలివేలు, ఎక్స్‌రే కోఆర్డినేటర్ బట్టు వెంకటేశ్వర్లు, టిబి హెచ్ఐవి సూపర్వైజర్, పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడిఎస్ఎంటి అభివృద్ధి పనుల ధ్వంసాన్ని అడ్డుకోవాలని వినతి



**-అధికారుల నిశ్శబ్దాన్ని అనుమానిస్తున్న బాధితులు...**
**జహీరాబాద్, అక్టోబర్ 8 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిది ఐడిఎస్ఎంటి కాలనీలో సుమారు 2 కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనుల ప్రభుత్వ ఆస్తుల ధ్వంసాన్ని అడ్డుకోవాలని జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నేత స్థానిక ప్రజలతో కలిసి పురపాలక సంఘం అధికారులకు పిర్యాదు చేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఐడిఎస్ఎంటి కాలనీలో 384 నంబర్ తో తన ప్లాటు కలదనీ, కాలనీలో చేసిన అభివృద్ధి పనులైన మురికి కాలువలను, రోడ్లను, మంచినీటి పైపులను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. ధ్వంసాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఇది మా భూమి అని అంటున్నారని, అది వారి భూమి అయితే దాదాపు రెండు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు ఎలా చేశారని ప్రశ్నించారు. 1990 లో ఐడిఎస్ఎంటీ కాలనీ పేరుతో డిటిసిపి లేఔట్ చేసి ప్రజలకు ప్లాట్లు విక్రయించారని, అలాంటి కాలనీలో ఉన్న అభివృద్ధి పనులను ప్రైవేటు వ్యక్తులు ధ్వంసం చేస్తుంటే పురపాలక సంఘం అధికారులు పట్టించుకోక పోవడం వెనుక అంతర్యం ఏమిటన్నారు. రోడ్ల ద్వసం పై అధికారుల నిశ్శబ్దాన్ని లబ్ధిదారులు అనుమానిస్తున్నారని, డబ్బులు ఇచ్చి కొన్న ప్లాట్లలో కొందరు వ్యక్తులు హద్దురాళ్ళు పాతుతున్నారని వినతి ప్రాంతంలో వివరించారు. ఈ చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుని, లబ్దిదారులకు న్యాయం చెయ్యాలని అధికారులను కోరారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**-బాకీ కార్డులు కాదు బిఆర్ఎస్ డోకా కార్డులు పంపిణీ చేస్తాం...**
**-పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు...**
**-నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటా...**
**-డిసిసి అధ్యక్షులు తూ కుంట నర్సారెడ్డి**
**గజ్వేల్ అక్టోబర్ 08 మన వార్త ప్రతినిధి** కెసిఆర్ అవినీతి అక్రమాలతో రాష్ట్ర ఖజానా దివాలా తీసినప్పటికీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికాబద్ధంగా ముందుకెల్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని శ్రీగిరిపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బాల్రాజ్, యూత్ ప్రెసిడెంట్ వెంకట్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ లో చేరగా, నర్సారెడ్డి వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు, రూ 2 లక్షల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వంటి సాహసోపేత నిర్ణయాలతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిబిఐకి అప్పగించగా, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల పంపిణీ, పర్యాటక శాఖ, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర వాటిలో కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, సహచర మంత్రుల ఘనకార్యాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నట్లు చెప్పారు. అయినప్పటికీ వాస్తవాలు మాట్లాడకుండా మాజీ మంత్రి హరీష్ రావు బాకీ కార్డు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండగా, తాము డోకా కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ తదితర వర్తింపజేస్తుండడంతో పేదలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకు కృషి చేసిన నేతలు చిమ్మిరెడ్డి, కుమార్ లను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, పార్టీ బాధ్యతలు సుఖేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి దండ్రులకు సమాజానికి గుర్తింపు తెచ్చే విదంగా విద్యార్థుల ప్రణాళిక ఉండాలి



**-ఎన్ సీ సంతోష్...**
**గజ్వేల్ అక్టోబర్ 08 మన వార్త ప్రతినిధి** విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఎంవిపి బాక్స్ క్రికెట్ స్టేడియం సందర్శించిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంవిపి క్రికెట్ అకాడమీ ద్వారా క్రికెట్లో శిక్షణ పొందుతున్న అండర్ 14 క్రీడాకారులు ఈనెల మేడ్చల్ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనబోతున్న సందర్భంగా మృత్యుంజయ యాదవ్ కోరిక మేరకు క్రికెట్ క్రీడాకారులకు యూనిఫాం అందజేయడం జరిగిందని, క్రికెట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గజ్వేల్ పేరును నిలబెట్టాలని క్రీడాకారులకు సూచించారు ఈ కార్యక్రమంలో. క్రికెట్ క్రీడాకారులు ఖాజా,లోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ శివప్రసాద్...



**చేగుంట అక్టోబర్ 8( మన వార్త ప్రతినిధి )**
చేగుంట మండలంలోని వడియారం, కర్నాల్ పల్లి, పోతన్ పల్లి, కసాన్పల్లి, గొల్లపల్లి, రాంపూర్, అనంతసాగర్, రుక్మాపూర్, ఇబ్రహీంపూర్, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాదు లు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏపీఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని తొమ్మిది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు క్వింటాల్కు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. సన్నరకం దాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, మండల వ్యవసాయ అధికారుల ధ్రువీకరణ పత్రాలు తేవాలని ఆయన తెలిపారు, రైతులు విక్రయించిన ధాన్యానికి మూడు నుండి నాలుగు రోజులలో నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు, రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ శివప్రసాద్ ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీ ఓ నరేష్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఏవో హరి ప్రసాద్,సిసి లు శంకర్, రామస్వామి, శ్వేత, సి ఏ మనీషా, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలి..




**-అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ పరిశ్రమ కార్మికుల డిమాండ్...**
**చేగుంట అక్టోబర్ 8 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికులు సమ్మెబాట పట్టారు, స్థానికంగా పర్మినెంట్ అయిన 69 మంది కార్మికుల అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని, యాజమాన్య మొండి వైఖరి విడనాడాలని, డిమాండ్ చేస్తూ నేడు రెండవ రోజు వంట వరకు కార్యక్రమాన్ని చేపట్టారు, సమ్మె చేపడుతున్న కార్మికులకు భారతీయ మజ్దూర్ సంగ్ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్లు సంఘీభావం తెలిపారు, పరిశ్రమలో కార్మికులకు ఎలాంటి భద్రత లేదని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందేనని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు, చేగుంట పరిసర గ్రామాల స్థానిక పర్మినెంట్ కార్మికులను ఢిల్లీ చత్తీస్గడ్ రాష్ట్రాలకు అక్రమంగా బదిలీలను చేయడం విరమించుకోవాలని బదిలీలపై అక్కడికి వెళితే తమ భార్య పిల్లలను పోషించుకోవడం చాలా కష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు బదిలీ చేసిన కార్మికులను వెంటనే వారి బదిలీలను రద్దు చేయాలని, కార్మికులను ఎప్పుడు బయటకు పంపియాలని ఆలోచనతోనే యాజమాన్యం ఉన్నదని కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ఎప్పుడూ కూడా ఆలోచన చేయడం లేదని వారన్నారు, అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, శాంతియుతంగా ఆందోళన చేపట్టినప్పుడే యాజమాన్యం దిగివచ్చి కార్మికులకు న్యాయం చేయాలని లేకపోతే కార్మికుల డిమాండ్ లు నెరవేర్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,జనరల్ సెక్రటరీ కుల్ల నర్సింలు, ట్రెజరర్ కుంట రాజ్ కుమార్ చవాన్ సురేష్ కుమార్, శ్రీనివాస్, నవీన్ యాదవ్, పెద్దకృష్ణ, సునీల్, పాస్వాన్, యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సుభాష్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ భర్త దౌర్జన్యం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 8 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 135 డివిజన్ సుభాష్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ భర్త అనిల్ కిషోర్ దౌర్జన్యం చేశాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సమాచారం ప్రకారం, దొడ్డి విలేజ్‌కు చెందిన ఓ వ్యక్తి అడిగినంత ముడుపులు ఇవ్వలేదనే కారణంతో ఆ వ్యక్తిపై రాజకీయ ప్రాబల్యాన్ని వినియోగించి అన్యాయానికి పాల్పడ్డాడు. బాధితుడు ఎన్నో ఏళ్లుగా కాలనీలో నివాసం ఉంటూ శాంతియుత జీవనం సాగిస్తున్నా, ఇటీవలి కాలంలో ఆయన ఇంటి ముందు నడిరోడ్డుపై జిహెచ్ఎంసి అధికారులతో బోర్డు పెట్టించారని స్థానికులు చెబుతున్నారు.గతంలో కూడా పలుమార్లు ఆ నాయకుడి అనుచరులు సెటిల్మెంట్ పేరుతో మంతనాలు జరిపారని బాధితుడు పేర్కొన్నాడు. ఏదైనా ఉంటే అన్నతో మాట్లాడుకో.లేదంటే నీ ఇంటిముందు కమ్యూనిటీ హాల్ కట్టిస్తాం అంటూ పలుమార్లు బెదిరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడు మాట్లాడుతూ,నేను ఎలాంటి తప్పు చేయలేదు. డబ్బులు ఇవ్వలేదని ఇలా అన్యాయంగా బోర్డు పెట్టించి ఇబ్బంది పెడుతున్నారు. నాకు న్యాయం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నాను" అని తెలిపాడు.ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ప్రజలకు సేవ చేయాల్సిన నేతలు, వారే ఇలాంటివి చేస్తే ప్రజలు ఎక్కడికి వెళ్తారు?" అని ప్రశ్నిస్తున్నారు.ప్రజలు ఈ ఘటనపై ఉన్నతాధికారులు, పోలీసు శాఖ తక్షణ విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు


**–కాంట్రాక్టర్లు కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .అక్టోబర్ 8 (మన వార్తా ప్రతినిధి) :**సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయుట కొరకు 08 అక్టోబర్ 09 అక్టోబర్ తేదీలలో నిర్వహించే కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం లో భాగముగా



జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం శ్రీమతి కవితా నాయుడు అధ్యక్షతన బుధవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ కొత్తగూడెం ఏరియాల పరిధిలోని కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం శ్రీమతి కవితా నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించే ఉద్దేశ్యం తో సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీఎన్.బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తముగా గల కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని, ఇందులో భాగముగా ముందుగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ కొత్తగూడెం ఏరియాల నాన్–మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పించటానికి కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకంలో సభ్యత్వం పొందుటకు కాంట్రాక్ట్ ఉద్యోగుల నెల జీతం 21,000 లోపు ఉండాలని, అదే విధముగా మొదటి దశ సభ్యత్వ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని, రెండవ దశలో 10 మంది కంటే తక్కువ కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు కూడా అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయం తో పాటు భీమా సౌకర్యం కూడా ఉంటుంది అని కావున ఈ సదుపాయాన్ని కాంట్రాక్టర్ల ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంకా నాన్–మైనింగ్ లో పనిచేస్తున్న వారికి ఉదహరించిన అర్హతలు కలిగిన కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులువారి సంబందిత నోడల్ అధికారులతో సంప్రదించి ఈ రిజిస్ట్రేషన్స దవకాశాన్ని సద్వినియోగ పరచుకొన వలసినదిగా విజ్ఞప్తి చేశారు.అనంతరం ఈఎస్ఐసి అధికారులు సంబందిత ఏరియాల అధికారులు సిబ్బంది ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు కాంట్రాక్టర్లకు కాంట్రాక్ట్ ఉద్యోగుల సభ్యత్వాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం శ్రీమతి కవితా నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్)వై.వి.ఎల్.వరప్రసాద్, జివి మోహన్ రావు, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్,డివై.పిఎం నరేన్ చక్రవర్తి, అధికారులు,కాంట్రాక్టర్లు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అల్వాల్ ఏంఎచ్ఆర్ కాలనీలో అక్రమ నిర్మాణం పర్మిషన్ ఒకటి కట్టడం మరొకటి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 8 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం ఏంఎచ్ఆర్ కాలనీలో మరోసారి అక్రమ నిర్మాణం వెలుగులోకి వచ్చింది.జిహెచ్ఎంసి అధికారులు జారీ చేసిన పర్మిషన్ లేఖ ప్రకారం సంబంధిత భవనానికి కేవలం 2 అంతస్తుల (G+2) నిర్మాణానికే అనుమతి ఉన్నది. అయితే పర్మిషన్‌ను అతిక్రమిస్తూ పెంట్ హౌస్‌ల నిర్మాణం కొనసాగుతోంది.ప్రజలు ప్రశ్నిస్తున్నారు అధికారుల కంటికి కనిపించంత పెద్ద నిర్మాణం జరుగుతుంటే, జిహెచ్ఎంసి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు కాలనీ వాసుల ఆవేదన ప్రకారం, అక్రమ నిర్మాణాల కారణంగా కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, నీటి సరఫరా, పార్కింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. పర్మిషన్ పత్రం ఒకటి, కట్టడం మాత్రం మరొకటి అధికారులు చూసి చూడనట్టు ఉన్నారు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఈ విషయంపై ఉన్నతాధికారులు తక్షణ విచారణ జరిపి, అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని, అలాగే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రహదారులపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు...



**–నిజాంపేట ఎస్ ఐ బండి రాజేష్...**

**రామాయంపేట అక్టోబర్ 8( మన వార్త ప్రతినిధి)** గతంలో రహదారులపై ,ధాన్యం ఎండబెట్టడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలవగా,కొంతమంది తీవ్రంగా గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు మీద ధాన్యం ఎండబెట్టిన బాధ్యులపై నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ రోడ్డు మీద ధాన్యం ఎండబెట్టడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ట్రాఫిక్‌లో ఆటంకాలు,ప్రజల ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి అని తెలిపారు.రైతులు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా,రహదారి పక్కన సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం ఎండబెట్టాలని సూచించారు. అలాగే రోడ్డు మీద ఎండబెట్టిన ధాన్యం వెంటనే తొలగించాలని హెచ్చరించారు. ఇకపై రోడ్డు మీద ధాన్యం ఎండబెట్టడం వలన ఏవైనా ప్రమాదాలు జరిగితే, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని నిజాంపేట ఎస్ఐ బి. రాజేష్ స్పష్టం చేశారు.

## ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దర్శనమిస్తున్న ఫ్లెక్సీలు...




**నార్సింగి అక్టోబర్ 8( మన వార్త ప్రతినిధి)**

నార్సింగి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్న రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ ను జారీ చేసి ఎన్నికల కోడ్ ను అమలు పరచాలని హుకుం జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు కూడా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర మంతటా ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నా నార్సింగి గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి లో మాత్రం కోడ్ ఇంకా అమలు కానట్టు కనబడుతోంది. కోడ్ అమలులోకి వచ్చి 11 రోజులు గడుస్తున్నా, నిబంధనల ప్రకారం 24 గం లో తొలగించాల్సిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు మాత్రం పట్టణ కేంద్రంలో దర్జాగా దర్శనమిస్తున్నాయి. ఓటర్లకు ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఏ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఉండకూడదన్నది కోడ్ ఉద్దేశ్యం కాగా, కోడ్ అమలులోకి వచ్చి ఇంత కాలం గడిచినా "నాకు అడిగే వారు ఎవరు" అన్న చందంగా వ్యవహరిస్తున్న నార్సింగి ఈఓ తీరు పట్ల పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కోడ్ అమలులో భాగంగా రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం పాటిస్తున్న ఈఓ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## స్థానిక ఎన్నికల్లో మాదిగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి...



**–మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా..**

**ఇల్లంతకుంట అక్టోబర్ 08 (మన వార్త ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బుధవారం శ్రీ రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో "మాదిగల అలయ్%–%బలయ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని మాదిగ కులస్తులు సమిష్టిగా తీర్మానం ఆమోదిస్తూ,రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎక్కడైతే రిజర్వేషన్ కేటాయించబడుతుందో ఆ స్థానాల్లో మాదిగ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఎంపీటీసీ మరియు సర్పంచ్ స్థానాల్లో మాదిగలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.అధిక మెజార్టీతో గెలిపించి మాదిగల సత్తా స్థానిక సంస్థ ఎన్నికల్లో చూపుదాం అని అన్నారు.రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,మరియు వివిధ గ్రామాల మాదిగ కులబంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో బాకీ కార్డుల పంపిణీ హామీలు అమలు చేయలేదంటూ కాంగ్రెస్ పై కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఫైర్



**కోరుట్ల అక్టోబర్ 08 మన వార్త ప్రతినిధి**

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని ఎమ్మెల్యే సంజయ్ ఈ సందర్భంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అన్ని వర్గాలనూ మోసం చేసిందని, వారి పాలనను ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు, ప్రతి ఇంటికీ ఈ కార్డులు పంపిణీ చేసి కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ శ్రేణులతో ఎమ్మెల్యే సంజయ్ ప్రచారం నిర్వహించారు.

## డిజిటల్ లిటరసి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా విద్యాధికారి కె.రాము



**కోరుట్ల అక్టోబర్ 08 మన వార్త ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాయికల్, కథలాపూర్, రష్మీదర్ తేజ బిఇడి కళాశాల పరిధిలోని కోరుట్ల, భీమారం, మేడిపల్లి మండలాల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ, కంప్యూటర్ ఆధారిత శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్ లిటరసి కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉండాలని ఆయన సూచించారు. కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత సబ్జెక్టులకు సంబంధించిన కంప్యూటర్ అవగాహన పై రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కె. రాజేష్, మండల విద్యాధికారి మధు, ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, సదాశివ్, టెక్నీకల్ ఇంచార్జ్ నాగరాజు, రిసోర్స్ పర్సన్స్ బి. రాజగోపాల్, రాజగోపాల్ రెడ్డి, సంతోష్, శ్రీకాంత్, కె. శ్రీనివాస్, సి.ఆర్.పి లు పి. గంగాధర్, మాన్విత, జ్యోతి, దేవేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



**హనుమకొండ అక్టోబర్ 8(మనవార్త ప్రతినిధి):**కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశం లో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.పార్ట్ టైం అధ్యాపకులు సరియైన జీతాలు పొందలేక అర్థాకలితో ఆరు నెలల జీతాలు మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ అర్హతలు కలిగి ఉన్నప్పటికీ వేతనాలలో మాత్రం విచక్షణ ఉందని వాపోయారు.పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డిని రిజిస్టార్ ఆచార్య వి రామచంద్రం కలిసి సమస్యలు ఏకరువు పెట్టగా మీ సమస్యలు పరిష్కరించడానికి మా వంతు ప్రయత్నం చేస్తారని అదేవిధంగా అధ్యాపకుల పదవి విరమణ వయస్సు రెగ్యులర్ కాంట్రాక్టు అధ్యాపకుల తో సమానంగా 65 సంవత్సరాల వరకు మీకు కూడా పొడిగింపు కొనసాగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేయాలని ఇది రొటీన్ గా జరిగే పని అయినప్పటికీ ప్రభుత్వం అధికారులు తమ ఆధీనంలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్త సమస్యగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తూ పార్ట్ టైం అధ్యాపకులను కన్వర్షన్ చేయకుండా ఆపుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ శ్రీధర్, బూర డాక్టర్ నివాస్, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ నాయకుని సోదరుడి భౌతిక కాయానికి సుజిత్ రావు నివాళి



**కోరుట్ల, అక్టోబర్ 08 మన వార్త ప్రతినిధి** బుధవారం నాడు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండి రాజీ సోదరుడు ఇటీవల మరణించగా, ఆ మృతదేహానికి టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుజిత్ రావు కోరుట్లలోని రాజీ ఇంటికి చేరుకొని, మృతుని భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన రాజీ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, మృతుని ఆత్మకు శాంతి కలగాలని సుజిత్ రావు ఆకాంక్షించారు. ఈ నివాళి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు కూడా సుజిత్ రావు వెంట పాల్గొన్నారు.

## గంజాయి సేకరిస్తున్న వారిని పట్టుకున్న కేయూ పోలీసులు




**హనుమకొండ అక్టోబర్ 8(మనవార్త ప్రతినిధి):**గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసిపి నర్సింహారావు కేసు వివరాలు తెలుపుతూ రూ. 20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని,వారిని విచారించగా రాను హెూస్సైన్,తండ్రి అల్తాప్ హెూస్సైన్, సుకరుర్కుతి, కోచ్ బెహార్,దిన్హత, బెస్ట్ బెంగాల్ నివాసులు గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్, సిరెన్ బర్మన్,సదిఅలేర్ కుతి, కోచ్ బేహార్ , వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడని, విషయాన్ని తన చిన్ననాటి స్నేహితుడు అయిన మరో నిందితుడు నూర్ మహమ్మద్ మియా,కోచ్ బేహార్, దిన్హత, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి కి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్ముతే అధిక డబ్బులు సంపాదించవచ్చునని అనుకోని వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూపాయలను రెడి చేసుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలిస్ వారిని చూసి భయపడి మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చి మంగళవారం హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు అపే క్రమంలో వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని గంజాయి సిజ్ చేశారు. వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని గంజాయి అమ్మకం దారులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి హనుమకొండ ఏసిపి నరసింహారావు అభినందనలు తెలిపారు.

## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం...



**నిజాంపేట అక్టోబర్ 8( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహాసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా ఉంటాం

**-కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనపడితే అక్కడ నిలదీయాలి...**

**-మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్...**

**హనుమకొండ అక్టోబర్ 8(మనవార్త ప్రతినిధి):**ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రత్యేకంగా



తయారు చేసి ఆటో డ్రైవర్లకు అందజేసిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండ లోని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఈ బాకీ కార్డుల వంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ బాకీ కార్డుతో పాటు,ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలుకు నోచుకోకపోవడంతో కాంగ్రెస్ ఆటో అన్నలకు బాకీ కార్డును ప్రత్యేకంగా తయారు చేసి ఈ రోజు ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుతో ఆటో కార్మికుల పొట్టకొట్టిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలతో గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ 14 ఏళ్ల పాటు తెలంగాణ అంతట తిరిగి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని తెలంగాణను సాధించి పదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధితో కూడిన పాలన అందించారని, దేశం మొత్తం కూడా తెలంగాణ వైపు చూసిందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాలలో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ఎన్నికల సమయంలో క్యారెంటీ కార్డు అని,ఆరు గ్యారెంటీలు అని,420 హామీలతో పేరుతో గద్దెనెక్కినదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి. ఏ వర్గం ప్రజలను కూడా న్యాయం చేయలేదని అన్నారు. ఏ వర్గాలకైతే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఆ వర్గం ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని అడిగితే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అనేక కేసులు పెడుతూ చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు కేసులు కొత్త కాదని, కేసులకు భయపడేది లేదన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ, కాంగ్రెస్ తో మీలాఖత్ అయి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దెబ్బతీస్తుందన్నారు. గ్యారెంటీలలో ఆటో కార్మికులకు నెలకు రూ. 1000,వితంతువులకు రూ. 2500,వికలాంగులకు రూ. 6000,విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని మభ్యపెట్టి, గద్దెనకినటువంటి ప్రభుత్వం వాటిని 22 నెలలు అయినా అమలు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల బతుకులను చిందర వందర చేసిందని అన్నారు. అనేక మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని,దానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు. పాలన అంతా కూడా రివర్స్ గేర్ లో జరుగుతుందని,బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఆటో కార్మికుని కాపాడుకుంటారని అన్నారు. కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## పేదలకు అండగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న మంత్రివర్యులు-సీతక్క



**వెంకటాపూర్ అక్టోబర్. 8 మన వార్త ప్రతినిధి**

నిరుపేదల బాధ తనదనుకుని ముందుండే గొప్ప మనసు గలవారు మా సీతక్క వెంకటాపూర్(రామప్ప)మండలంలోని పాలంపేట గ్రామానికి చెందిన అఫ్సర్ జానీ కుమారుడు ఫయాజ్ హన్మకొండలోని చక్రవర్తి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతిచెందగా అతని బిల్లు మొత్తం 1,10,000 రూపాయలు అయ్యాయి. కానీ,ఆ కుటుంబం కనీసం ఆ బిల్లు కట్టలేని పరిస్థితుల్లో ఉండగా వారి,కుటుంబానికి అండగా నిలుస్తూ వెంకటాపూర్(రామప్ప)మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్ తక్షణమే స్పందించి,మంత్రివర్యులు-సీతక్క కి ఫోన్ చేసి,వారికి సహాయాన్ని అందించాలని కోరగా అక్కహాస్పిటల్ వైద్యబృందానితో మాట్లాడి 1,10,000 బిల్లును 1,00,000 మాఫీ చేయించి,కేవలం 10,000 మాత్రమే బిల్లు కట్టి,ఫయాజ్ మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులు అందేవిధంగా తోడ్పడ్డారు. వారి కుటుంబసభ్యులు మంత్రివర్యులు-సీతక్క కి ఎల్లవేళలా రుణపడిఉంటామని,మీరు అందించిన సహాయం జీవితాంతం మరువలేనిదని కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు. అలాగే,ఈ సహాయానికి మాకు తోడ్పడిన బండి.శ్రీనివాస్ కి కూడా కృతజ్ఞతలు తెలిపారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ




**-బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులుపిడిశెట్టి రాజు...**

**కోహెడ సెప్టెంబర్ 08 మన వార్త** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ యూత్ విభాగం కోహెడ గ్రామ శాఖ అధ్యక్షులు పెసర సుధాకర్ తండ్రి పెసరు రవి గత మూడు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్నాబీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈరోజు వారి నివాసమునకు వెళ్లి రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘానికి, ముదిరాజ్ కుల సంఘానికి పెసరు రవి సేవలు మరువలేనివని అయిన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి కుటుంబ సభ్యులు, సుధాకర్ సోదరులు తదితరులు ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురద చల్లే ప్రయత్నం చేయకండి..



**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి...**

**జమ్మికుంట,అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన వాక్యాలను కొంతమంది కావాలని దురుద్దేశంతో వక్రీకరించి దుష్ప్రచారానికి వెనుకుండి ప్రోత్సహిస్తు రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ కు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా, రాష్ట్ర కాంగ్రెస్ లో క్రియాశీలకంగా ఉన్నవారు. వీరిద్దరూ మంచి స్నేహితులు ఆ సన్నిహితంతో సంభాషించుకోవడం తప్ప, తెలంగాణ రాష్ట్రంలో ఏ కులానికి, ఏ వర్గానికి కించపరిచే విధంగా మాట్లాడే వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ కాదని ఆయన స్పష్టం చేశారు. క్యాబినెట్ మంత్రులందరూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న క్రమంలో కొంతమంది ఉద్దేశపూర్వకంగా, బీసీ ఎస్సీ మైనారిటీ నాయకుల ఎదుగుదల ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, వారు తమ పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

## ట్రాఫిక్ నియంత్రణకై పోలీస్, మున్సిపల్ కలసి పనిచేద్దాం



**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ అక్టోబర్ 8(మనవార్త ప్రతినిధి):**ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్,మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు,రోడ్ల ఆక్రమణలు,ప్రధాన రోడ్ల మార్గంలో వాహనదారులకు ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి,కాళోజి సెంటర్,తెలంగాణ జంక్షన్,మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు,ప్రదానం రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లారుల్లో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకొవాలని. ముఖ్యం ప్రధాన రోడ్డు మార్గం లోని డివైడర్ల ఎత్తును పెంచాలని. అలాగే రోడ్లపై వినియోగంలో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్ష కాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి వాహన రాక పోకలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుక వచ్చారు. ట్రాఫిక్ అధికారులు సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని,ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్,మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తింపు,రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరం. ఇరువురు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం అని సీపీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ,ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి,వెంకన్న,సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..



**నిజాంపేట అక్టోబర్ 8 ( మన వార్త ప్రతినిధి )**

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం నిజాంపేటకు చెందిన కొమ్మట ఎల్లం(25) కూలి పని కొరకు మేడ్చల్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పనికి వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మేడ్చల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని నిజాంపేట పోలీస్ లకు సమాచారం అందించారు.

## బిజెపి నాయకుడు రాజిరెడ్డిని పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు...



**నిజాంపేట అక్టోబర్ 8 ( మన వార్త ప్రతినిధి )**

గత 15 రోజుల నుండి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కలచ్చుగారి రాజిరెడ్డి,ని బుధవారం హైదరాబాద్ అల్వాల్ లోని ఆయన నివాసానికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేరుకొని రాజిరెడ్డి,ని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని రాజి రెడ్డి,కి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల మాజీ సెక్రటరీ సాంబయ్య,శ్రీనివాస్ రోషన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం పై దళితుల నిరసన..

**–అడ్లూరికి క్షేమాపణ చెప్పకుంటే హుజురాబాద్ లో తిరగనివ్వం...**

**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
గత రెండు రోజుల క్రితం ఒక మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై దున్నపోతు అని చేసిన అనుచిత వ్యక్యలను వెంటనే వెనక్కి తీసుకొని సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కి బే షరతుగా క్షేమాపణ చెప్పాలని బుదవారం స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తాలో దళిత సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ఎస్సి లు బీసీ లు కులమాత బేధాలు లేకుండ ఒక్క తల్లి పిల్లల లాగా కలిసి ఉంటారని అలాంటి పరిణామంలో



ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టం లో దళితులను ఎందుకు చిన్న చూపు చూస్తున్నారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. దళితులు అగ్రహానికి గురైతే ఎలా ఉంట్టుందో రానున్న రోజుల్లో చూస్తారని హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి బే షరతుగా క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో హుజురాబాద్ లో మంత్రి పొన్నం ను అడుగడుగునా అడ్డుకోవడానికి దళిత సంఘాల నాయకులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మోలుగు దిలీప్, అంబాలా ప్రభాకర్, మంద రాకేష్, కోలుగూరి నరేష్, రేణుకుంట్ల సాగర్, బండారి ప్రశాంత్, గంగరపు ప్రవీణ్, శాంతన్,ఎర్ర సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోయిన యువతి

**దుమ్ముగూడెం, అక్టోబర్ 08, మన వార్త, ప్రతినిధి.**
దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొర్స రుచిక (24) అనే గర్భిణీ యువతి ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రిలో చేరి దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయింది. వివరాల ప్రకారం, రుచిక రెండు రోజులుగా ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ కోసం ఉన్నది. అయితే మంగళవారం సాయంత్రం ఆమెకు అకస్మాత్తుగా ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో వైద్యులు వెంటనే స్పందించి, శస్త్రచికిత్స ద్వారా డెలివరీ చేశారు. ఈ ప్రక్రియలో రుచికకు ఫిట్స్ రావడంతో ఆమె మృతి చెందినట్లు తెలిపారు. ఆపరేషన్ అనంతరం బాబును సురక్షితంగా బయటకు తీయగా, ప్రస్తుతం శిశువు పై ప్రత్యేక వైద్యపరమైన శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. మృతురాలి భర్త మారయ్య మాట్లాడుతూ, "ప్రసవం సాఫీగా జరుగుతుందని అన్న నమ్మకంగా ఉన్నాం. కానీ చివరి నిమిషంలో రుచిక ప్రాణాలు కోల్పోవడం మాకు తీవ్ర దురదృష్టం" అని వేదన వ్యక్తం చేశారు. రుచిక మృతదేహాన్ని స్వగ్రామమైన కొత్తపల్లికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**శ్రీరంగాపురం అక్టోబర్ 8 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య తనిఖీ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ మోజస్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు తనిఖీ చేస్తూ సిబ్బంది



రిజిస్టర్స్,విద్యార్థుల రిజిస్టర్స్,ఆఫీస్ రికార్డులను పరిశీలించారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను, సరికొత్త ఆలోచనలతో విద్యాబోధన చేయాలని మంచి ఫలితాలు విద్యార్థులు సాధించాలని వారు తెలిపారు. తర్వాత విద్యార్థులతో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ స్నేహ గ్రూపుల ద్వారా విద్యార్థుల చదువు,వివిధ అంశాల్లో నైపుణ్యం సాధించాలని,విద్యార్థులు జీవితాల్లో మంచి లక్ష్యాన్ని పెట్టుకుని చదవాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వనపర్తి జిల్లా ఉమాదేవి,హైదరాబాద్ ఎలిప్ సంస్థ సభ్యులు మాధవి,ఖాసీం మరియు కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్ళందకుంటలో నారీ శక్తి కార్యక్రమం...




**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
ఇళ్ళందకుంటలో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా సిపి ఆదేశాల మేరకు సేఫ్ హ్యాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులు విస్తృత స్థాయిలో ఎన్ఫోర్స్‌మెంట్ లో భాగంగా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేశారు. లా అండ్ ఆర్డర్ విధులలో భాగంగా మహిళా బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించారు. అదేవిధంగా కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

# పెరుగుతున్న పత్తి ధరలు..



**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కు కొత్త పత్తి బుదవారం రూ 6,800 పలికింది. 55 వాహనాలలో 392 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు. మోడల్ ధర రూ 6200, కనిష్ట ధర 5500 పలికింది. సంచులలో కొత్తపత్తిని ఇద్దరు రైతులు మూడు క్వింటాలు విక్రయానికి తీసుకొని వచ్చారు. గరిష్ఠ ధర రూ 4500, మోడల్ ధర రూ 4500,కనిష్ట ధర రూ 4000 కు వ్యాపారులు కొనుగోలు చేశారు. కొనుగోళ్లను మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం,కార్యదర్శి మల్లేశం పరిశీలించారు.

# కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి రథోత్సవంపై పురవీధుల గుండా ఊరేగింపు



**గంభీరావుపేట అక్టోబర్ 08 మన వార్త ప్రతినిధి.**
గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ హరిహర దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి పద్మావతి అలవేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంపై పురవీధుల గుండా ఊరోగింపులో ముందు చిన్నారులు దాండియా కోలాటాలు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ భక్తులను కనువిందు చేస్తున్నారు స్వామివారికి మహిళలు మంగళారతులు తీసుకువచ్చి దర్శించుకుంటున్నారు. గ్రామంలో గోవిందా నామస్మరణలతో మారుమోగాయి భక్తులు స్వామివారిని పెద్ద ఎత్తున దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటున్నారు, బుధవారం ఉదయం వెంకటేశ్వర స్వామి రథోత్సవం పైన భక్తులు దర్శనమిచ్చారు, వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు భక్తులకు ఉంటాయని, వేద పండితులు తెలిపారు ,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బి ఆర్ ఎస్, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాస్కప్ చైర్మన్, కొండూరి రవీందర్రావు,సెస్ డైరెక్టర్ నారాయణరావు, మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ, యూత్ మండల అధ్యక్షుడు, స్వామి, వేద పండితులు రామాచారి. రామయ్య పంతులు. సూర్య పంతులు. రాధాకృష్ణ గిరి. ఆలయ కమిటీ చైర్మన్ దొంతినేని పాపారావు. వైస్ చైర్మన్ జోగు సురేష్. ఆలయ కమిటీ సభ్యులు శేఖర్, రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి...



**– తాహసిల్దార్ కనకయ్య...**

**జమ్మికుంట/?హుజురాబాద్, అక్టోబర్08( మన వార్త ప్రతినిధి):** సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని 30 రోజులలోపు తప్పనిసరిగా అందించాలని తాహసిల్దార్ కనకయ్య స్పష్టం చేశారు. సమాచారం పొందడం ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా, పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సదస్సు జరిగింది. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థులు, పౌరులు పాల్గొన్నారు. ?తాహసిల్దార్ కనకయ్య మాట్లాడుతూ "పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వడంలో విఫలమైతే, సంబంధిత అధికారులు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్‌కు బాధ్యులవుతారు," అని హెచ్చరించారు. సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు కొలిపాక రమేష్, మేకల నవీన్ కుమార్, స్వప్న, యాల ముత్యంరెడ్డి, అనిల్ కుమార్, మూగల రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శిగా కాసుల కిరణ్ కుమార్..



**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
బీసీ సాధికారత భవన్,, సుల్తాన్ బజార్, కోటి,హైదరాబాద రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశం. వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శి గా కాసుల కిరణ్ కుమార్ ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు ప్రధాన కార్యదర్శి యుగంధర్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కాసుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో42 బిసి రిజర్వేషన్ లో (ఏ బి సి డి ఇ) ఉప వర్గీకరణ చేసి ఎన్నికలు జరపాలని, సహకార సంఘాలకు10 లక్షల రూపాయలు ఫెడరేషన్లకు పాలకమండలి వేయాలని బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బెల్లం దుర్గా రావు కు, కీర్తి యుగంధర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్ సంఘు వీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు తొవిటి సదానంద చారి, గోగులస్వామి, బోదేరా ప్రవీణ్ కుమార్, గుంజి నరసింహారావు, రానా నాగేష్ సింగ్, కుమార్ మహేంద్ర, పసుపులేటి కరుణాకర్, కొత్తపల్లి బాయమ్మ, వెన్ను అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సేవలోనే ప్రభాకర్ పటేల్..



**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):** గ్రామంలో ఎవ్వరికీ ఆపద వచ్చినా నేనున్నానంటూ,ప్రజా సేవకుడుగా గంద్రపల్లి గ్రామ ప్రజలకు శ్రీరామరక్షగా గంద్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ అండగా నిలుస్తున్నాడు. జమ్మికుంట మండలం లోని గంద్రపల్లి గ్రామంలోని నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అండగా నిలుస్తూ గ్రామ ప్రజలకు తన వంతు సహకారం అందిస్తు మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. స్వగ్రామంలో చల్ల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తనవంతుగా పేదకుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ 2000 నగదు బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే తనుగుల రాపర్తి సదానందం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబానికి బియ్యం,రూ,2000 అందజేశారు. భవిష్యత్తులో కుటుంబాన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇవ్వడంతోపాటు,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. దాతలు కూడా వారి సహకారాన్ని అందించాలని కోరారు. తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ను గ్రామ ప్రజలు అభినందిస్తూ ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమములో జక్కే అశోక్,రాజయ్య, రవి,చందు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి




**–గ్రేడ్ ఏ రకానికి రూ.2389 కామన్ రకానికి రూ.2369 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**రాజన్నసిరిసిల్ల, అక్టోబర్ –08** వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2025–26) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 నిర్ణయించిదని వెల్లడించారు. ధాన్యం సేకరణలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కీలకమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన ధాన్యానికి టోకెన్లు జారీ చేసి, రైతుల నుంచి సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలో రైతుల భూమి సర్వే నంబర్, ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? బ్యాంక్ ఖాతా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతుల బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యం తరలింపు, దించుకోవడంలో ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, ఐకేపీ ఆధ్వర్యంలో 144, వివిధ శాఖల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందుబాటులో పరికరాలు జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు డిజిటల్ కాలిపర్స్, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. గన్ని సంచులు, ధాన్యం తరలింపు, రైస్ మిల్లుల్లో ధాన్యం దించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని కోరారు. సమీక్షలో డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండలకేంద్రం లో పోషణ మాసం వేడుకలు....




**వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడజి ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా బోయినపల్లి మండలంలోని బోయినపల్లి రెండవ అంగన్వాడి సెంటర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శ్రీమంతాలు, అన్నప్రాశన వంటి సాంప్రదాయ కార్యక్రమాల ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీడీపీఓ సూపర్వైజర్లు ఆరోగ్య పర్యవేక్షకులు అంగన్వాడి టీచర్లు మరియు స్థానిక మహిళలు హాజరయ్యారు పోషణ అభియాన్ లక్ష్యాలను వివరించుతూ, సీడీపీఓ సౌందర్య గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. తల్లి శిశు ఆరోగ్యం మెరుగు పర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని సూచించారు కార్యక్రమం చివరగా హాజరైన వారికి పోషకాహారం మరియు ఆరోగ్య చైతన్యంపై అవగాహన కల్పించారు ఇచ్చుట ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ నిర్మల హెల్త్ సుప్రవేజర్ హేమలత పోషణ్ అభియాన్ రాజ్ కుమార్ బోయినపల్లి మండలం అన్ని అంగన్వాడీ కేంద్రల టీచర్లు గర్భిణీలు బాలింతలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## సిగ్గు లేకుండా పీపీపీపై అబద్ధాలు చెబుతున్నారు



**– మాజీ సీఎం జగన్‌పై కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఫైర్...**

అమరావతి: మాజీ సీఎం జగన్‌కు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా.. సిగ్గు లేకుండా పీపీపీపై అబద్ధాలు చెబుతున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగనే 16 మెడికల్ హబ్‌లకు పీపీపీ టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఇప్పుడు తానే వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. జె టాక్స్‌కు భయపడి టెండర్లకు ఎవరూ రాలేదని విమర్శించారు. ఇప్పుడు పీ-4 పథకం విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు సీఎం చంద్రబాబు మీద నమ్మకం ఉంచారని అన్నారు. ఆరోగ్య శ్రీ ప్రారంభించినప్పుడు జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి కూడా పీపీపీ చేశారని పట్టాభిరామ్ తెలిపారు. ఆయన చేసింది కూడా తప్పు అని చెబుతావా.. జగన్ అంటూ ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యానికి ఒక్క పైసా ఖర్చు చేయని జగన్.. రిషికొండ ప్యాలెస్‌కి మాత్రం రూ. 500 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. జగన్ చేసిన పాపాల వల్లనే ఈ పరిస్థితికి చేరుకున్నారని ఆరోపించారు. అది తెలుసుకుంటే మంచిదని పట్టాభిరామ్ హితవు పలికారు. గత ప్రభుత్వంలో నర్సీపట్నం మెడికల్ కాలేజీకి రూ.500 కోట్ల అంచనా వేశారని పట్టాభిరామ్ గుర్తు చేశారు. కానీ ఖర్చు రూ.11.7 కోట్లు మాత్రమే అని విమర్శించారు. అలాగే ఉత్తరాంధ్ర నాలుగు మెడికల్ కాలేజీల అంచనా వ్యయం రూ.2100 కోట్లు.. అయితే ఖర్చు చేసింది కేవలం రూ.212 కోట్లు మాత్రమే అని ఆరోపించారు. జగన్ రేపు(గురువారం) నర్సీపట్నం వెళ్తారట.. మెడికల్ కాలేజీలను చూస్తారట.. అని చెప్పుకొచ్చారు. అక్కడున్నది ముళ్ల కంచలే కదా.. అక్కడకెళ్లి గంతులేస్తావా జగన్..అని పట్టాభి ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా కుర్చీ కావాలని చిన్న పిల్లాడు లాలీపాప్ కోసం మారాం చేస్తున్నట్లు తన ప్యాలెస్‌లో కూర్చుని జగన్ డ్రామా ఆడుతున్నారని ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు.

## మరోసారి భారీ వర్షాలు..



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు ప్రాంతాల మీదుగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్లు ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు. ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే ఇవాళ పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లా దక్కిలిలో 77.2మిమీ, అల్లూరి జిల్లా అరకులో 61మిమీ, నెల్లూరు జిల్లా దగదర్తిలో 57.7మిమీ, బాపట్ల జిల్లా రామకూరులో 56.5మిమీ, అనకాపల్లి జిల్లా పాములవాకలో 48.5మిమీ, కడప జిల్లా పులివెందులలో 45.5మిమీ వర్షపాతం నమోదైందని ఆయన పేర్కొన్నారు. రేపు(గురువారం) కూడా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దూర ప్రయాణాలు రద్దు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులకు సమచారం ఇవ్వాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

## ఏపీలో రోడ్ల మరమ్మతుల కోసం రూ.1,000 కోట్లు



**– పాలనాపరమైన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం...**
**– రాష్ట్రవ్యాప్తంగా 274 రహదారులకు మరమ్మతులు..**
**– రాష్ట్ర రహదారులకు రూ.400 కోట్లు కేటాయింపు...**
**– జిల్లా రహదారుల కోసం మరో రూ.600 కోట్లు..**

ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల కోసం ఏకంగా రూ.1,000 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు నిధులకు పాలనాపరమైన అనుమతులు ఇస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రాష్ట్రంలోని మొత్తం 274 రహదారులను బాగుచేయనున్నారు. మంజూరైన నిధులను రాష్ట్ర, జిల్లా రహదారుల పనులకు వేర్వేరుగా కేటాయించారు. ఇందులో భాగంగా, రాష్ట్ర రహదారుల (స్టేట్ హైవేస్) పరిధిలోని 108 పనుల కోసం రూ.400 కోట్లు కేటాయించారు. అదేవిధంగా, వివిధ జిల్లాల్లోని ముఖ్యమైన 166 రహదారుల మరమ్మతుల కోసం రూ.600 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

## బాణసంచా పరిశ్రమలో పేలుడు..



**– ఆరుగురు సజీవ దహనం..**
**– సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..**

అమరావతి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ఈ అగ్నికీలల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వివిధ ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో 40 మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలిసింది. పేలుడు ధాటికి బాణాసంచా తయారీ కేంద్రం గోడ కుప్పకూలింది.సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.బాణసంచా పేలుడు ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## రాయవరం ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**– బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు.. ఆరుగురు కార్మికులు మృతి...**
**– ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి...**
**– క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం...**
**– మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి...**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనలో ఆరుగురు కార్మికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే పూర్తి సమాచారం సేకరించిందని మంత్రి తెలిపారు. క్షతగాత్రులకు సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. "గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కష్టకాలంలో వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## జగన్ కోట్ల రూపాయలు దోచుకున్నారు




**– మంత్రి నిమ్మల రామానాయుడు...**


పశ్చిమ గోదావరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకెళుతుందని జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను బ్యాంకులో జగన్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. లబ్ధిదారుల నెత్తిన జగన్ అప్పుల భారం మోపారని విమర్శించారు. టిడ్కో గృహాలలో మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మున్సిపాలిటీల నిధులను సైతం దారి మళ్లించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. పట్టణాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. కల్తీ లిక్కర్, ఇసుక, గనులు, విలువైన భూముల ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా జగన్ సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందని మంత్రి రామానాయుడు ధ్వజమెత్తారు.

## ఈ ఆకులు ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రం..



కొత్తిమీరలో ఎన్నో ఔషధగుణాలు దాగున్నాయి. కొత్తిమీర ఆహారం రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య అధ్యయనాలు పేర్కొంటున్నాయి.. కొత్తిమీరను భారతీయ వంటలలో ఉపయోగించడం సర్వసాధారణం..దాదాపు ప్రతి కూరగాయల రుచిని మెరుగుపరచడానికి.. సువాసనతోపాటు తాజాగా కనిపించేలా చేయడానికి ఉపయోగిస్తారు. ఇది మాత్రమే కాదు, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి, అనేక ఇతర మసాలా దినుసులను జోడించడం ద్వారా రుచికరమైన చట్నీ కూడా తయారు చేయవచ్చు.. అందుకే.. దీని పేరు వింటేనే ప్రజల నోళ్లలో నీళ్లు ఊరుతుంటాయి.. ప్రజలు అన్ని రకాల కూరగాయలతో పాటు నాన్ వెజ్ వంటలలో కూడా పచ్చి కొత్తిమీరను ఉపయోగిస్తారు. ఇలా దాదాపు ప్రతి వంటకానికి ఈ పచ్చి ఆకులే ప్రాణం. దాని రుచి, సువాసన అందరి మూడ్‌ని రిఫ్రెష్ చేస్తుంది. పచ్చి కొత్తిమీర ఆహారం రుచి, తాజాదనాన్ని పెంపొందించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. పచ్చి కొత్తిమీరను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. జీర్ణ సంబంధ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ఖచ్చితంగా పచ్చి కొత్తిమీరను మీ ఆహారంలో చేర్చుకోండి.డ్రై స్కిన్, ఎగ్జిమా వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. దాని సహాయంతో మీరు వేసవిలో మీ శరీరాన్ని సహజంగా డిటాక్స్ చేయవచ్చు.రక్తశుద్ధిలో సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మూత్ర సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది..

## వేరుశెనగలు వేయించి కాదు..




ఉడికించిన వేరుశనగలను తీసుకుంటే అజీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. హృద్రోగ సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది. మధుమేహ వ్యాధి నుంచి ఉపశమనాన్నిస్తుంది. వేయించిన వేరుశెనగల కంటే.. ఉడికించిన వేరుశెనగల్లో తక్కువ కెలోరీలు వుంటాయి. ఫలితంగా ఒబిసిటీకి దూరంగా వుండొచ్చు. స్థూలకాయం: ఉడకబెట్టిన వేరుశెనగలో ఉండే పోషకాలు మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. దీన్ని తినడం వల్ల మీకు వెంటనే ఆకలి అనిపించదు. ఉడకబెట్టిన వేరుశెనగను తినే వారి కడుపు నిండుగా ఉంటుంది. వారు తమ బరువును కూడా నియంత్రించగలుగుతారు. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది: ఉడికించిన వేరుశెనగలో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఉడికించిన వేరుశెనగ తీసుకోవడం కొలెస్ట్రాల్ రోగులకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. జ్ఞాపకశక్తి: ఉడకబెట్టిన వేరుశెనగను తీసుకోవడం వల్ల మీ జ్ఞాపకశక్తి బాగా ఉంటుందని నమ్ముతారు. ఇది మీ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. వేరుశెనగ విటమిన్ %జు% మంచి మూలంగా పరిగణించబడుతుంది. ఇది జ్ఞాపకశక్తికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఉడికించిన వేరుశెనగలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరం. దీన్ని తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఉడికించిన వేరుశెనగలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ పరిమాణంలో ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉడికించిన వేరుశెనగను తీసుకోవచ్చు.

## నిమ్మ గడ్డితో ఎన్ని ప్రయోజనాలో..



అప్పుడప్పుడు కొంతమంది అనుకోకుండా మూడ్ ఆఫ్ లోకి వెళుతుంటారు. ఆ మానసిక స్థితిని సెట్ చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మానసిక స్థితి ఆఫ్‌లో ఉన్నప్పుడు తాజా అనుభూతిని కలిగించే మొక్కను ఇదివరకే కనుగొన్నారు. ఆ మొక్కల్లో ఒకటే నిమ్మ గడ్డి. నిమ్మ గడ్డి అనేక లక్షణాలను కలిగి ఉంది. దాని రిఫ్రెష్ సువాసన మానసిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలను కూడా ఉన్నాయి. ఈ నిమ్మ గడ్డిని హెర్బ్‌గా కూడా ఉపయోగిస్తారు. దాని నూనె అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడానికి, పరిమళ ద్రవ్యాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీన్ని ఇంట్లో కూడా సులభంగా పెంచుకోవచ్చు. ప్రస్తుతానికి, నిమ్మ గడ్డి వల్ల కలిగే ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం. నిమ్మగడ్డితో మానసిక ప్రశాంతత.. మీ మానసిక స్థితిని మెరుగుపరచడానికి నిమ్మ గడ్డి సువాసన బాగా పనిచేస్తుంది. దీని సువాసన వేసవిలో తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మీరు దాని నూనెను ఆయిల్ డిఫ్యూజర్‌లో ఉంచి ఉపయోగించవచ్చు. ఇది మీ ఇంటిని అంతటా ఆహ్లాదకరమైన సువాసనను వ్యాప్తి చేస్తుంది. లెమన్ గ్రాస్ తో రోగనిరోధక శక్తి.. లెమన్ గ్రాస్ తో టీ తయారు చేసి తాగవచ్చు. ఒక కప్పు వేడి నిమ్మ గడ్డి టీని సిప్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇది ఒక రుచికరమైన మార్గం. జీర్ణ సమస్యలకు చెక్.. పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో నిమ్మగడ్డి రసం సహాయపడుతుంది. లెమన్ గ్రాస్ టీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అపానవాయువు, తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపించడం వంటి సాధారణ జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చర్మ సౌందర్యానికి.. నిమ్మ గడ్డి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మానికి కూడా మేలు చేస్తుంది. మొటిమలు, జిడ్డు చర్మంతో ఇబ్బంది పడే వారు తమ చర్మ సంరక్షణలో నిమ్మగడ్డిని చేర్చుకోవాలి. ఇది యాంటీ బాక్టీరియల్, సహజ ప్రక్షాళనగా పనిచేస్తుంది. ఈ నీళ్లతో ముఖం కడుక్కోవచ్చు లేదా గ్రైండ్ చేసి ఫేస్ ప్యాక్ లా వేసుకోవచ్చు.

## థైరాయిడ్ సమస్య మహిళలకే వస్తుందా..!




థైరాయిడ్ సమస్య ప్రస్తుతం సర్వసాధారణంగా మారుతున్న వ్యాధి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఇది ఎవరినైనా, ఏ వయస్సులోనైనా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యను ఎక్కువగా మహిళలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అవగాహన లేకపోవడం వల్ల చాలామంది తమకు థైరాయిడ్ సమస్య మొదలైంది అని మొదట్లో గుర్తించడం లేదు. దీనికి సంబంధించి ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో థైరాయిడ్ వ్యాధి ఏమిటి? దీని గురించి అపోహలు ఏమిటి? వ్యాధి గురించి నిజాలు ఏమిటి? ఈ రోజు తెలుసుకుందాం.. థైరాయిడ్ అనేది హార్మోన్ల వ్యాధి. దీనిని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోక పోతే సమస్యలు తీవ్రంగా ఉంటాయి. నిజానికి థైరాయిడ్ అనేది మెడ ముందు ఉండే చిన్న గ్రంథి. దీని పని హార్మోన్లను విడుదల చేయడం. అయితే అవసరమైన దానికంటే ఎక్కువ లేదా తక్కువ హార్మోన్లను విడుదల చేసినప్పుడు సమస్యలు మొదలవుతాయి. అవసరమైన దానికంటే ఎక్కువ హార్మోన్లను విడుదల చేయడం వల్ల హైపర్ థైరాయిడిజం.. అవసరమైన దానికంటే తక్కువ హార్మోన్లను విడుదల చేయడం వల్ల హైపోథైరాయిడిజం ఏర్పడుతుందని థైరాయిడ్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన ఆహారం థైరాయిడ్ సమస్య వస్తే బరువు పెరుగుతామనే ఒక అపోహ ప్రజల్లో ఉంది. అయితే ఇది పూర్తిగా నిజం కాదు. బరువు పెరగడం అనేది సాధారణ లక్షణం.. అదే విధంగా బరువు తగ్గడం కూడా జరగవచ్చు.థైరాయిడ్ జన్యుసంబంధమైన వ్యాధి అని అనుకుంటారు. అయితే థైరాయిడ్ సమస్య ఎవరికైనా, ఏ వయస్సులోనైనా సంభవించవచ్చు. దీనికి కారణం చెడు జీవనశైలి కూడా కావచ్చు.థైరాయిడ్ సమస్య మహిళల్లో మాత్రమే వస్తుంది అని ఎక్కువ మంది అనుకుంటున్నారు. అయితే ఈ సమస్య ఎవరికైనా రావచ్చు.థైరాయిడ్ ఉంటె లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయని అనుకుంటారు. అయితే కొన్నిసార్లు థైరాయిడ్ సమస్య బయటపడదు. అయితే ఆలోచనలో మార్పులు, చిరాకు, జుట్టు రాలడం వంటి చాలా సాధారణ లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ నిర్ధారణ కోసం పరీక్ష సహాయం తీసుకోవాలి.ఔషధం మాత్రమే ఈ వ్యాధిని నియంత్రించగలదని భావిస్తున్నారు. అయితే మందులతో పాటు మెరుగైన జీవనశైలితో ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారుక్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. తగినంత నిద్ర పోవాలి. ఒత్తిడిని నియంత్రించుకోవాలి. ఆహారం: అయోడిన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. అయితే వైద్యుడిని సంప్రదించకుండా సొంతంగా ఏమీ చేయవద్దు. ఈ వ్యాధి వృద్ధులలో మాత్రమే వస్తుందని ఎక్కువమంది అనుకుంటున్నారు. అయితే మారిన జీవనశైలి కారణంగా ప్రస్తుతం అన్ని వయస్సుల వారు ఈ వ్యాధితో బాధపడుతున్నారు.

## విడుదల తేదీని ప్రకటించిన కార్తీ 'వా వాతియర్'



స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పలుసార్లు వాయిదా పడుతూ వస్తుంది. అయితే ఈ తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ఎట్టకేలకు ప్రకటించింది. ఈ సినిమాను డిసెంబర్ 05న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.


# కంప్లీట్ మేకోవర్..




**-గ్లామర్ డోస్ పెంచేసిన కళ్యాణి ప్రియదర్శన్...**

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. కోలీవుడ్ నటుడు రవిమోహన్ నటిస్తున్న ఫాంటసీ ఫిల్మ్ %+వఅఱవ%. మేకర్స్ ఈ మూవీ నుంచి %ూవఎఱ ూవఎఱ% అంటూ సాగే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. కలర్‌ఫుల్‌గా సాగుతున్న ఈ పాటను చూసి స్టన్ అవుతున్నారు నెటిజన్లు. దీనిక్కారణం ఏంటనుకుంటున్నారా..? ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.

## హైదరాబాద్ విమానాశ్రయం విస్తరణ...!




**-రూ.14,000 కోట్లతో కొత్తగా మరో టెర్మినల్, రన్‌వే ఏర్పాటు..**
**-2029 సెప్టెంబరు నాటికి విస్తరణ పూర్తి...**

హైదరాబాద్, శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని (ఆర్‌జీఐఏ) పెద్దఎత్తున విస్తరించాలని ఎయిర్‌పోర్టు నిర్వహణ సంస్థ జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) భావిస్తోంది. ఇందుకోసం వచ్చే మూడేళ్ల కాలంలో దాదాపు రూ.14,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు జీహెచ్ఐఏఎల్ ఒక అంతర్గత డాక్యుమెంట్‌లో పేర్కొంది. ఈ విస్తరణలో భాగంగా ప్రస్తుత టెర్మినల్‌ను విస్తరించటంతో పాటు కొత్తగా మరో టెర్మినల్‌ను రన్‌వేను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో ఈ పనులు ప్రారంభించి 2029 సెప్టెంబరు నాటికి ఈ విస్తరణ పనులు పూర్తి చేయాలని జీహెచ్ఐఏఎల్ భావిస్తోంది. ఎందుకంటే ? ఏటా 3.4 కోట్ల మంది ప్రయాణికులు, గంటకు 42 విమానాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా జీఎంఆర్ గ్రూప్ శంషాబాద్ ఎయిర్‌పోర్టును నిర్మించింది. 2017-18లో 1.83 కోట్లుగా ఉన్న ప్రయాణికుల సంఖ్య ఏటా 7.1 శాతం వృద్ధి రేటుతో గత ఆర్థిక సంవత్సరం 2.95 కోట్లకు చేరింది. రాకపోకలు సాగించే విమానాల సంఖ్యా గంటకు 36కు చేరింది. అంటే ఎయిర్‌పోర్టు త్వరలోనే గరిష్ఠ సామర్థ్యానికి చేరువవుతోంది. దీంతో వెంటనే విమానాశ్రయం సామర్థ్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో ప్రస్తుత టెర్మినల్ ప్రయాణికుల వార్షిక సామర్థ్యాన్ని 3.4 కోట్ల నుంచి 4.7 కోట్లకు విస్తరించడంతో పాటు కొత్తగా 2 కోట్ల మంది ప్రయాణికులు, 46 నుంచి 47 విమానాలు రాకపోకలు సాగించేలా ఇంకో టెర్మినల్, 3,800 మీటర్ల పొడవైన రన్‌వే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ విస్తరణ, ఆధునీకరణను అధునాతన సదుపాయాలతో పూర్తి చేయాలని జీహెచ్ఐఏఎల్ భావిస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసే రన్‌వేలో క్యాటగిరి-1 ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, అధునాతన నావిగేషన్ పరికరాలను ఏర్పాటు చేయనుంది. దీంతో రన్‌వే సరిగా కనిపించక పోయినా పైలెట్లు విమానాలను సురక్షితంగా ల్యాండింగ్ చేయగలుగుతారు.

## నేడు ఇండియన్ మార్కెట్లోకి వివో వై400 ప్రో 5జీ




నేడు ఇండియన్ మార్కెట్లోకి వివో వై400 ప్రో 5జీ చైనాకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో తన వై సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రో భారతీ మార్కెట్‌లో విడుదల చేయనుంది.చైనాకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో తన వై సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రోని శుక్రవారం భారతీ మార్కెట్‌లో విడుదల చేయనుంది. ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టంతో పనిచేసే ఈ ఫోన్ గతేడాది విడుదలైన వివో వై300 ప్రో స్మార్ట్ ఫోన్‌కు అడ్వాన్స్‌డ్ వర్షన్. 6.77 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్, ఆంగ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టం, 50 మెగాపిక్సెల్ కెమెరా, 90 వాట్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్, 5500 ఎంఏహెచ్ బ్యాటరీతో అందుబాటులోకి రానుంది. దీని ధర విషయానికి వస్తే బేస్ వేరియంట్ అయిన 8 జీబీ ర్యామ్ం128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ధర రూ.25,000 లుగా ఉండే అవకాశం ఉంది. ఇదే రేంజ్‌లో ఉన్న వన్‌ప్లస్ నార్డ్ సీఈ4, నథింగ్ ఫోన్ 3ల, మోటరోలా ఎడ్జ్ 60కి పోటీగా నిలువనుంది. ఫెస్టివల్ గోల్డ్, ఫ్రీ స్టైల్ వైట్, నెబులా పర్పుల్ కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ లభిస్తుంది.స్పెసిఫికేషన్స్..డిస్‌ప్లే: 6.77 ఇంచ్, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ రేటు, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ప్రాసెసర్: మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ర్యామ్: 8జీబీ వరకు స్టోరేజీ: 256జీబీ వరకు కెమెరా: 50 ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా (882), 32 ఫ్రంట్ కెమెరా బ్యాటరీ: 5500 ఎంఏహెచ్, 90 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ ఆపరేటింగ్ సిస్టమ్: ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ 15 ఇతర ఫీచర్లు: 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే, ఆప్టికల్ ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 5జీ నెట్‌వర్క్ సపోర్ట్, ఐఎ 65 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ యూఎస్బీ టైప్ సీ పోర్ట్

## స్విస్ బ్యాంకుల్లో పెరిగిన భారత నిధులు




**-2024 నాటికి రూ.37,600 కోట్లు..**
**-2023తో పోలిస్తే ఇది మూడింతలు...**

స్విస్ బ్యాంకుల్లో మన దేశ నిధులు పెరుగుతున్నాయి. గత ఏడాది చివరికి ఇవి 350 కోట్ల స్విస్ ఫ్రాంక్స్‌కు (సుమారు రూ.37,600 కోట్లు) చేరాయి. 2023తో పోలిస్తే ఇది మూడింతలు ఎక్కువ. అయిన మన దేశ ఘరానా పెద్దలు స్విస్ బ్యాంకుల్లో భద్రంగా దాచుకున్న సొమ్ములను ఇందులో కలప లేదు. అది ఎంత మొత్తం ఉంటుందనే విషయాన్నీ స్విట్జర్లాండ్ కేంద్ర బ్యాంక్ అయిన స్విస్ నేషనల్ బ్యాంక్ వెల్లడించలేదు. అలాగే ఎన్ఆర్ఐలు, ఇతరులు ఇంకో దేశం నుంచి జమ చేసిన మొత్తాన్ని కూడా ఇందులో కలపలేదు. మన దేశానికి చెందిన ఆర్థిక సంస్థలు, కంపెనీలు తమ స్థానిక శాఖల ద్వారా జమ చేసిన మొత్తాన్ని మాత్రమే ప్రస్తుతానికి స్విస్ బ్యాంక్ వెల్లడించింది. ప్రస్తు తం ఉన్న రూ.37,600 కోట్లలో దాదాపు పదో వంతు (సుమారు రూ.3,675 కోట్లు) భారత కంపెనీల ఖాతాదారుల ఖాతాల్లో ఉంది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 11 శాతం ఎక్కువ.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com